

## మార్కాపురానికి బీసీ బాలికల వసతి గృహం మంజూరు

2 లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 05 శనివారం సంపుటి : 29 సంచిక : 79

# కాసు ను అభినందించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 4): కాసు చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వరరెడ్డి ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అభినందించారు.యు ఎస్ ఏ వెళ్లిన కందుల నారాయణరెడ్డి ,కాసు నివాసానికి వెళ్లి పలు విషయాలపై చర్చించారు. ఇటీవల కొనకనమిట్ల మండలంలో జరిగిన కార్యక్రమంలో కాసు వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ లో చేరిన సందర్బంగా ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ అభివృద్ధికి కూడా కృషి చేయాలని ఈ సందర్బంగా ఎమ్మెల్యే కందుల అన్నారు. మీ సేవలు పార్టీకి కూడా అవసరమని,పార్టీ మీ సేవలను గుర్తించి మీకు భవిష్యత్తులో పార్టీలో మంచి గుర్తింపు ఇస్తుందని కందుల కాసు తో అన్నారు.. ట్రస్టు ద్వారా చేసే సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ చేపట్టే కార్యక్రమంలో పాల్గొని తన వంతు కృషి చేస్తానని కాసు అన్నారు..ముందుగా తన నివాసానికి వచ్చిన ఎమ్మెల్యే కందులకు కాసు పుష్ప గుచ్చము ఇచ్చి స్వాగతం పలికారు..

# పోతంపల్లి చెరువుకు గండి

### – యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులకు అధికారులకు ఆదేశాలిచ్చిన గూడూరి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఏప్రిల్ 4): మండలం లోని పోతంపల్లి చెరువురుకు గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం ప్రభావం వల్ల పోతంపల్లి చెరువుకు గండి పడి పెద్ద ఎత్తున వర్షపు నీరు చేరాయి. దీంతో చెరువు కట్టకు ఒక పక్క గండి పడడంతో పొలాల్లోకి వృథాగా వర్షపు నీరు పోయాయి.అసలే వేసవి కావడంతో నీరునిలుపుకునేందుకు రైతులు ఎర్రగొండ పాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన గూడూరి ఎరిక్షన్ బాబు అధికారులతో మాట్లాడి మమ్మతులను ప్రొక్లేయిన్లు, సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన గండిని పూడ్పించారు. తక్షణమే స్పందించినందుకు గ్రామస్తులు ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపారు.

# వైభవంగా శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థాన ప్రతిష్టా మహోత్సవ వేడుకలు





### – పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 4) : పట్టణం లోని రామాంజనేయనగర్ నందు వెలసిన శ్రీశ్రీశ్రీ పట్టాభి రామస్వామి దేవస్థానంలో జరిగిన శ్రీ మత్ గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శిఖర,కలశ,శిలా ధ్వజ నూతన విగ్రహ ప్రతిష్ఠ,మహా కుంబాభిశేఖ మహోత్సవ వేడుకల్లో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం

2 లో

# గొబ్బూరు సమీపంలో రోడ్డు ప్రమాదం - వ్యక్తి మృతి




2 లో

## మార్కాపురానికి బీసీ బాలికల వసతి గృహం మంజూరు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 4): సిఎంఓ ఆదేశాలతో మార్కాపురం పట్టణం లోని 10 వ వార్డులో బీసీ బాలికల వసతి గృహం మంజూరైనట్లు పంచాయతీ కార్యదర్శి మురళి తెలిపారు.మురళి మాట్లాడుతూ జిల్లా డివిజన్ అధికారుల సహకారంతో త్వరలో బీసీ విద్యార్థినీలకు వసతి గృహం ఏర్పాటు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఛైర్మన్ మాదాసు రంగనాయకులు, జనరల్ సెక్రెటరీ శంకర్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థాన ప్రతిష్టా మహోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త  అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా  ఆలయంలో అన్నా రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,నిర్వాహకులు అన్నా రాంబాబు ని దుశ్శాలువ,పూలమాలల తో ఘనంగా సన్మానించారు.

## గొబ్బూరు సమీపంలో రోడ్డు ప్రమాదం - వ్యక్తి మృతి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఏప్రిల్ 4): మండలం లోని గొబ్బూరు సమీపంలో శుక్రవారం జాతీయ రహదారిపై  రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. బోల్తా పడిన బొలెరో వాహనం లో ఉన్న వారిని రక్షించేందుకు రోడ్డు పై లారీని ఆపి, డ్రైవర్, క్లీనర్ అక్కడ కి వెళ్ళారు. రోడ్డు పై ఆగి ఉన్న లారీని గమనించకుండా వేగంగా వచ్చిన మిరప లోడు లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మిరప లోడు లారీలో ఉన్న ఒక రైతు మృతి చెందగా,మరో రైతు, డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు రిమ్స్ కు తరలించారు.పెద్దారవీడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి హామీ ఈసిగా బెల్లంకొండ కిషోర్



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 4): మార్కాపురం మండలం ఇన్చార్జి ఏ పి ఓ గా బెల్లంకొండ కిషోర్ నియామకం అయ్యారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మర్యాద పూర్వకంగా మండల నాయకులను కలవడం జరిగింది.మార్కాపురం టిడిపి అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి ని,మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు ని మర్యాద పూర్వకంగా కలిశారు

# విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఇమ్మడి





అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 4): పట్టణం నందు శ్రీమత్ గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శిఖర, కలశ శిలా ధ్వజ నూతన విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్  ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, మట్టం శ్రీనివాసులు, చాబోలు ఫణీంద్ర, ఈర్లపాటి రమణ, దురుబేసుల శ్రీనివాసులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రైతులకు పట్ట పగలే చుక్కలు చూపిస్తున్న పొగాకు కంపెనీలు

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 4): దేశానికి రైతే రాజు అంటారు ఇలాంటి పొగాకు కంపెనీల వల్ల ఆత్మహత్య శరణ్యం అన్న విధంగా రైతులు గగ్గోలు పెడుతున్నారు.నియోజక వర్గంలోని రైతులు కొన్ని వేల హెక్టార్లలో కొన్ని కంపెనీల ద్వారా(జి పి ఐ, అలయన్స్,ఐ టి సి)పొగాకు సాగు చేశారు. పొగాకు సాగు చేసే ముందు ఈ కంపెనీలతో ఒప్పందం చేసుకొని వారి ద్వారా నారును తీసుకొని ఒక ఎకరాకు దాదాపు లక్ష రూపాయలు ఖర్చు పెట్టి చుక్క బార్లీ, దొరకు(బ్యార్ని ఆకు)సాగు చేశారు.రేయనక, పగలనక, ఎండనక, వాననక, వాగనక, వరదనక, రాయనక, రప్పనక, దుమ్మనక, దుప్పనక, ముల్లనక, ముంపనక, పురుగనక, పామనక, కోడికూత కూయగానే నాగలెత్తి పొలంజేరి సాలుపట్టి కొండ్రవేసి ధుక్కుదున్నిధుగలేసి నీరుపెట్టి ధమ్ముచేసి విత్తునాటి పైరుపెంచి పస్తులుండి పుస్తులమ్మి మందుజల్లి కలుపుతీసి కాపకాచి, ముసలి, ముతక, అమ్మ, నాన్న, పిల్లాజెల్ల, ఇల్లంతఏకమై, కోతకోసి, ఎండబెట్టి కుప్పనూర్చి, చెక్కులు చేసి, బండికట్టి,  ఇల్లు చేర్చి ఒప్పందం చేసుకున్న పొగాకు కంపెనీ గల వారికోసం, కొనుగోలు దారులు కోసం రెండు నెలల నుండి కంటిమీద కునుకు లేక దిగాలుగా రైతన్న ఎదురు చూస్తున్నాడు.సాగు చేసి పంట చేతికి వచ్చి రెండు నెలలు గడిచిన కంపెనీల ద్వారా కొనుగోలు లేక కంపెనీల నుండి సరైన సమాచారం అందక రైతులు చెక్కులు కట్టి ఇళ్లల్లో పెట్టుకున్నారు.కొనుగోలు చేయవలసిన ఈ మూడు కంపెనీలు సరైన సమాచారం ఇవ్వకుండా కొనుగోలు చేయకుండా పెట్టుబడి పెట్టిన రైతులను రోడ్డుపాలు చేసాయి.కంపెనీలకు సంబంధించిన ఉద్యోగులైన ఎఫ్ టి లు, సూపర్వైజర్లు రైతు ఫోన్లకి, వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం స్పందించి  రైతులకు తగిన న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శ్రీ సాయి బాలాజీ లో ఘనంగా నాలెడ్జ్ ఎక్స్ పో, గ్రాడ్యుయేషన్ డే




అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 4): మార్కాపురం పట్టణం లోని శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో 5 వ తరగతి పూర్తి చేసుకుని 6వ తరగతి లో ప్రవేశించబోతున్న వారి నాలెడ్జ్ ను తల్లి దండ్రుల ముందు వ్యక్త పరిచి వారికి గ్రాడ్యుయేషన్స్ తో వారి పేరెంట్స్ ద్వారా వారికి సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవం జరిపించారు. నీ వేడుకలను ప్రైమరీ ఇన్చార్జ్ సుభాషిని ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ పి ప్రకాశరావు అధ్యక్షతన ప్రారంభమైంది. ప్రకాష్ రావు మాట్లాడుతూ హై స్కూల్ లో కూడా బాగా చదివి మంచి ప్రగతిని చూపించాలన్నారు. ప్రిన్సిపాల్ మస్తాన్ వలి మాట్లాడుతూ తల్లిదండ్రుల మాట వింటూ మొబైల్ టీవీలు చూడడం తగ్గించి చదువుపై దృష్టి సారించాలని అన్నారు. వేసవి సెలవుల్లో హ్యాండ్ రైటింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదో తరగతి బోధించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు పేరెంట్స్ అందరు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## చెన్నారెడ్డి పల్లి లో సోలార్ వీధి లైట్లు ఏర్పాటు




అగ్ని న్యూస్,తర్లుపాడు (ఏప్రిల్ 4): మండలం లోని చెన్నారెడ్డి పల్లి గ్రామ పంచాయితీ కి తర్లుపాడు మండలం లో గల రీ న్యూ సోలార్ ప్లాంట్ సంస్థ 7,50,000 విలువ చేసే 25 సౌర విద్యుత్ తో వెలిగే వీధి లైట్లను చెన్నారెడ్డిపల్లి సర్పంచ్ కుందురు వెంకట సుబ్బులు కు అందజేశారు. అనంతరం గ్రామంలో 22 సౌర వీధి లైట్లను ఏర్పాటు చేశారు. తర్లుపాడు గ్రామంలో ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, బస్టాండ్ సెంటర్ లో మూడు సౌర వీధి లైట్లను ఏర్పాటు చేశారు. చెన్నారెడ్డి పల్లి గ్రామ ప్రజలు రీన్యూ సంస్థ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు కుందురు సత్యనారాయణ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 4): కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ లో 2025 బ్యాచ్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీ శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఈ, ఏ ఐ ఎం ఎల్ విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం పాల్గొని, చివరి సంవత్సరం విద్యార్థులకు అద్భుతమైన వీడ్కోలు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్న వెంకట రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల విజయమే మా గర్వం. ఈ విద్యాసంస్థ మీకు పునాది వేసింది,ఇప్పుడు మీరు మీ కెరీర్‌ను మరింత బలంగా నిర్మించాలని విద్యార్థులకు సూచించారు. ఎక్కడైనా విజయం సాధించాలంటే నిరంతరం కృషి చేయడంతో పాటు నేర్చుకోవడం, ఆచరణలో పెట్టడం, కొత్త విషయాలను అన్వేషించడం అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని నిజాయితీ, నైతికత, శ్రమతో మీరు పెద్ద స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నా, కిట్స్ నుంచి చదివిన విద్యార్థిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, మీ విజయాలతో మా కళాశాలకు గౌరవాన్ని తీసుకు రావాలని కోరారు. కళాశాల సెక్రటరీ అన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ మీరు జీవితంలో ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకునే ఆవేశాన్ని కలిగి ఉండాలనీ, విజయం అనేది ఒక స్థానం కాదు, అది నిరంతర ప్రయాణం అని సూచించారు. ఇక్కడ మీరు పొందిన విజ్ఞానం, నైపుణ్యాలు మీ భవిష్యత్తును మెరుగుపరిచే అస్త్రాలు గా మారాలని, కష్టపడితే ఏదైనా సాధించగలరని విశ్వసించాలని అన్నారు. మీరు ఏ రంగంలో ఉన్నా సమగ్రతను, నీతిని మర్చిపోవద్దని, నిజాయితీగా పనిచేస్తే, ఎప్పుడూ మంచి ఫలితాలు పొందగలరని తెలిపారు. కిట్స్ ఎప్పుడూ మీకు సహాయంగా ఉంటుంది. ఎక్కడికి వెళ్లినా మీ మూలాలను మర్చిపోకుండా, ఈ కళాశాలకు పేరు తెచ్చేలా ప్రవర్తించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కృష్ణ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మాట్లాడుతూ కళాశాల జీవితంలో మీరు పొందిన జ్ఞానం, అనుభవం, స్నేహాలు – ఇవన్నీ మీ జీవితాన్ని మారుస్తాయి. ఎప్పుడూ ముందుకు సాగండి, నూతన మార్గాలను అన్వేషించాలని కోరారు. టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని మీరు సరికొత్త సాంకేతికతలను నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని కోరారు. జీవితంలో వచ్చే సవాళ్లను స్వీకరించండి, వాటిని అధిగమించే ధైర్యం కలిగి ఉండాలని, నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం ఎప్పుడూ మీతో ఉండాలన్నారు. మీరు ఎక్కడ ఉన్నా, కిట్స్ పేరు గర్వంగా వినిపించేలా ఆచరణలో చూపించండి. మీ విజయాలతో మా కళాశాలను గర్వపడేలా చేయాలని కోరారు. ఈ ఫేర్‌వెల్ వేడుకల్లో విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. వివిధ రకాల సాంస్కృతిక, వినోదాత్మక, సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సంగీత ప్రదర్శనలలో విద్యార్థులు నైపుణ్యాన్ని చూపించారు. నృత్య ప్రదర్శనలలో పాశ్చాత్య, సాంప్రదాయ నృత్యాలతో వేడుక మరింత అందంగా మారింది. నాటికలు,స్కిట్స్ లో విద్యార్థులు తమ అభినయంతో అందర్నీ ఆకట్టుకున్నారు. కొంతమంది విద్యార్థులు వారి కళాశాల అనుభవాలను షేర్ చేస్తూ, తమ భావోద్వేగాలను వ్యక్తం చేశారు. కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు. సి ఎస్ ఈ, ఏ ఐ ఎం ఎల్ విభాగాల , హెచ్ఓడీలు,అధ్యాపకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు క్రమశిక్షణ, కృషి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని,సమాజానికి ఉపయోగపడేలా వారి విజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపు సమయంలో విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ స్నేహితులు, అధ్యాపకులను వీడిపోవాల్సి వస్తున్నందుకు బాధపడుతూ, కళాశాలలో గడిపిన రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చివరగా, భోజన కార్యక్రమం నిర్వహించబడింది. కిట్స్ తరపున, ఫైనల్ ఇయర్ విద్యార్థులందరికీ భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించాలని మనఃపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు విద్యార్థులందరూ ఎక్కడ ఉన్నా కిట్స్ ప్రతిష్టను నిలబెట్టాలని ఆశిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం వారు కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రకృతి వ్యవసాయం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం



– ఏఓ దేవిరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 4): ప్రకృతి వ్యవసాయం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మార్కాపురంలో విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులపై శుక్రవారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరం అని, పెట్టుబడి తగ్గడంతో పాటు దిగుబడులు సాధించవచ్చు అన్నారు. వెలుగు సిబ్బంది సహకారంతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసికట్టుగా ప్రకృతి వ్యవసాయంపై మరింత విస్తృతంగా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉంద న్నారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ తయారుచేసి ప్రతి గ్రామ సంఘం పరిధిలో స్వయం సహాయ సహకార సంఘాల ద్వారా ప్రతి రైతు సాగు చేయబడు మొత్తం విస్తీర్ణము , పంట పేరు నమోదు చేయాలన్నారు. పంట నమోదు చేస్తే ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లక్ష్యంతో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ ఆఫీసర్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ లలితమ్మ, రవీంద్రారెడ్డి, వివోఏలు, విఏఏలు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అరుణోదయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 4): మండలం లోని అరుణోదయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ 29 వ వార్షికోత్సవాన్ని స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో అరుణోదయ స్కూల్ కరస్పాండెంట్ జింక చంద్రశేఖర్ చేతుల మీదగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లలకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు లో తోడ్పాటు అందిస్తూ కరాటే లాంటి క్రీడలలో ప్రోత్సహిస్తున్న అరుణోదయ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు.

## కొలతలలో వ్యత్యాసాలు వస్తే చర్యలు తప్పవు : పిడి జోసఫ్



– ఉపాధి హామీ ద్వారా ఆర్ డబ్ల్యూ ఎస్ లో 7 లక్షల నిధులకు లో జరిగిన పనుల రిజిస్టర్ అప్పగించలేదు

– మొక్కలు ప్లాంటింగ్, కొలతల్లో తేడాలు అధికం

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఏప్రిల్ 4): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023-2024 కు సంబంధించి సామాజిక తనిఖీ కార్యక్రమం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా డ్వామా పిడి జోసఫ్ సామాజిక తనిఖీ నిర్వహించగా మండలం లోని అన్ని గ్రామాల్లో చెన్నారెడ్డి పల్లి, పోతలపాడు, తర్లుపాడు, మిర్జపేట, గొల్లపల్లి, తాడివారిపల్లి, సీతానాగులవరం, తుమ్మల చెరువు, గానుగపెంట, రాగసముద్రం,కలుజువ్వలపాడు లలో మస్టర్ లో దిద్దులతో కూడిన బిల్లులు, మస్టర్ లలో సంతకం లేకుండా బిల్లులు జరిగాయని వెల్లడించారు. నీటి కుంటలు, సోప్ పిట్స్ వాటిలో కొలతల్లో తేడాలు వచ్చాయని తెలిపారు. చెన్నారెడ్డి పల్లి లో ఆర్ డబ్ల్యూ ఎస్ ద్వారా జరిగిన 5 లక్షల పనులకు రిజిస్టర్ ఇవ్వలేదని తనిఖీ బృందం వెల్లడించారు. మీర్జపేట లో 2 లక్షల పనులకు రిజిస్టర్ అందజేయలేదని సామాజిక తనిఖీ ప్రజావేదికలో తెలిపారు. మండలంలో 6 కోట్ల 63 లక్షల పనులు జరుగగా 64 లక్షల వ్యత్యాసం వచ్చిందని సామాజిక తనిఖీ పిడి జోసఫ్ వెల్లడించారు. రైతులు నాటిన మొక్కలు నీరు లేక ఎండినట్లయితే టెక్నికల్ అధికారికి రిపోర్ట్ అందజేయాలనీ లేకుంటే 6లక్షలు రికవరీ కట్టాలని తెలిపారు. వసుధకు వందనం, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిన మొక్కలు చనిపోతే వాటి ని రీ ప్లేస్ చేయాలనీ,జరిగిన చిన్న చిన్న పొరపాట్లకు 59వేలు ఫైన్ విధించినట్లు సామాజిక తనిఖీ లో వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్పీ మూర్తి, ఎంపీడిఓ చక్రపాని ప్రసాద్, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నీరు పెట్టిన అరటి రైతు



అగ్ని న్యూస్,కొమరోలు (ఏప్రిల్ 4): మండలంలో అరటి రైతు కన్నీరు పెట్టాడు. గురువారం మధ్యాహ్నం నుంచి శుక్రవారం తెల్లవారుజామున వరకు కురిసిన భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో అరటి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు తెలిపారు. కూలిపోయిన అరటి చెట్లను చూసి రైతు చెట్టును పట్టుకొని కన్నీరు పెట్టాడు. భార్య బంగారం తాకట్టు పెట్టి మరి పెట్టుబడి పెట్టినట్లు రైతు తెలిపాడు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మార్కాపురంలో దొంగల చేతివాటం



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 4):పట్టణ పరిధిలోని కొండేపల్లి రోడ్డులో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. తాళం వేసిన ఇంట్లో చొరబడి,ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి 30 వేల రూపాయల నగదు, కొంత బంగారంను దొంగతనం చేసినట్లు ఇంటి యజమాని గుర్తించి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ పోలీసులు దొంగతనంపై విచారణ చేపట్టారు.

# విశ్రాంత ఆర్మీ ఉద్యోగి మృతి



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 4):
పట్టణం లోని కొంగలవీడు రోడ్డులోని బిలాల్ మసీదు సమీపంలో కొమరోలు మండలం అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన ముక్కర చెన్నారెడ్డి రిటైర్డ్ ఆర్మీ అనే వ్యక్తి మృతి చెందాడు. మృతి గల కారణాలు తెలియాల్సి ఉందని, విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# అట్టహాసంగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం



(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

రాష్ట్ర ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టీజీ భరత్ మాట్లాడుతూటీడీపీ ప్రభుత్వం లోనే వ్యాపార వర్గాలు సంతోషంగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ దూండి రాకేష్, రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.




ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
KITS
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)